స్కూలు వదిలేశారు. చిన్న చిన్న పిల్లలంతా బిలబిల్లాడుతూ బైటికి వచ్చేస్తున్నారు కొందరు రిక్షాల్లో, కొందరు ఆయాలవెంటా వెళ్ళిపోతున్నారు. కొందరికి కార్లు వచ్చి రెడీగా వున్నాయి.

'బాబూ' 'రాణి' తమ 'ఆయా' కోసం పలుక్కుంటున్నారు ప్రతిరోజూ స్కూలు వదలకముందే వచ్చి గేటుదగ్గర రెడీగావుండే సీత యివాళ యింకా రాలేదేం? అనుకుని రెండు నిమిషాలు చూశారు. బాబుకి యేనిమి దేళ్ళు రాణికి ఆరేళ్ళు. పది నిమిషాలూ పావుగంటా యిలా టైము అయిపోతోంది. అందరూ వెళ్ళిపోతున్నారు. కానీ సీత జాడ లేదు రాణికి అసలే ఆకలిగా వుంది

"అన్నాయ్! ఆకలి" అంది నీరసంగా ముఖం వేలాడేసి

"సీత రాలేదు. పోనీ మనిద్దరం రోడ్డు

# చంద్రుడికో నూలుపోగు



గోవిందరాజు సీతాదేవి

దాటి యింటికి నడిచీ వెళ్ళిపోదామా!'' అన్నాడు పుస్తకాల సంచీ భుజాన్నించి జారి పోతూంటే పైకి యెగదోసుకుంటూ

''అమ్మయ్యో'' రోడ్డునపోయే కార్లనీ స్కూటర్లనీ టాక్సీలనీ చూస్తూ అంది రాణి

''మరేం ఫర్లేదు చెల్లాయ్, నేను జాగ్రత్తగా చూస్తానుగా నా చెయ్యి పట్టుకుని రా నువ్వు'' బాబు ధైర్యంగా అని చెల్లెలి చెయ్యి పట్టుకుంటూంటే రాణి గాభరా పడి పోతూ ''వద్దురా అన్నాయ్! అమ్మ చంపేస్తుంది'' చెయ్యి లాక్కుంది

''యేం తన్నదు నే చెప్తాగా'' అని చెల్లెలి చెయ్యి గట్టిగా పట్టుకుని రద్దీగావున్న రోడ్డు దాటాలని ప్రయత్నిస్తున్నాడు బాబు ఆటోలూ, కార్లూ, రిక్షాలూ చీమలబారుల్లా పోతూనే వున్నాయి రోడ్డుమీద

''ఆ యిప్పుడు పోదాం'' బాబు రోడ్డు మీదకి వెళ్ళబోతూంటే మరోవైపునించి లారీ ఒకటి స్పీడుగా ముందు కొచ్చేస్తోంది 'అన్నయ్యా' గావుకేక పెట్టిన రాణినీ బాబునీ అమాంతం వెనక్కి లాగేసుకున్నసీత యెప్పుడు వచ్చిందో ఆ యిద్దరు పిల్లలూ చూడనేలేదు లారీ స్పీడుగా వెళ్ళిపోయింది

''అమ్మయ్యా'' సీతని చుట్టుకున్నట్లే దగ్గరికి ఒదిగిన యిద్దరూ యేకకంఠంతో అన్నారు

''బాబూ నేను వచ్చేవరకూ వుండకుండా రోడ్డు దాటేస్తున్నారా!'' క్షణంలో తప్పిపోయిన ప్రమాదం గురించే యింకా ఆలోచిస్తూ ఆ యిద్దరు పిల్లలనీ జాగ్రత్తగా రోడ్డుదాటించి అవతలికి తీసుకువెళ్ళి మెల్లిగా నడుస్తూవుంది సీత

''నే వద్దన్నా అన్నయ్యే చేశాడు'' రాణి పితూరీ చేస్తోంది కానీ బాబు ''ఎందుకు యింత ఆలశ్యం అయిందీ'' అడిగాడు సీతని ఆసలు సీత అంటే తగని యిష్టం బాబుకి

''మా నాన్నకి జ్వరం బాబూ! డాక్టర్ దగ్గర మందుతెచ్చుకునే సరికి ఆలశ్యం అయిపోయింది'' అంది

''అలాగా! అదీసరేగానీ అమ్మ మేం రాలేదని గాభరాపడి పోతూంటూంది'' అని యింక స్కూల్లో జరిగిన సంగతులన్నీ గబగబా చెప్పేస్తూ నడుస్తున్నాడు తను చూసిన సినీమాల గురించీ తిన్న చాక్లెట్ల గురించీ ఆడిన ఆటలగురించీ సీతకి చెప్పటం బాబుకి బాగా అలవాటు బాబుచెప్పేవన్నీ ఓపిగ్గా వింటూ ముందుకి నడుస్తోంది సీత

''సీతా! యివాళ మాయింటికి కలకత్తా నించి మామయ్య వచ్చాడు. మరేమో చిన్నాన్న కూడా వచ్చాడు ఆయన యుద్ధంలో పని చేస్తున్నాడు నువు చూశావూ సీతా నేనూ పెద్ద అయింతర్వాత బాగా చదువుకుని యుద్ధంలోకి వెళ్ళిపోతా. యింకా చెప్పనా''

యింతలో బాబూ వాళ్ళనాన్నా అమ్మా వెతుక్కుంటూ పిల్లలురావటం ఆలస్యం అయిపోయిందని ఆదుర్దాపడిపోతూ యెదురు వస్తున్నారు. రాణి వాళ్ళను చూస్తూనే ''అమ్మా'' అంటూ పరుగునవెళ్ళి తల్లిని వాటేసుకుని సీతరావటం ఆలస్యం కావటం అన్నాతనూ రోడ్డుదాటటానికి ప్రయత్నించటం లారీ స్పీడుగారావటం గబగబా చెప్పేసింది జానకమ్మ సీతవైపు కోపంగాచూసి ''టైముకి వెళ్ళకుండా యెక్కడికి వూరేగటానికి వెళ్ళావే!'' అంది'' సీత భయంగా చూస్తూనే అంది ''యివాళ మానాన్నకి.. జ్వరం.''

''వూ.. నీసోది వినే వోపిక లేదుగానీ యిప్పటికి చాలు రేపు మరోకర్ని మాట్లాడతాను ఫస్ట్కొచ్చి జీతం పట్టుకుపో'' కటువుగా అంది

''అమ్మా యీ ఒక్కసారికీ మన్నించండమ్మా''

''పదహారోసారి యిలా అడగటం''

సీతకళ్ళలో నీళ్ళు తిరగటంచూసి జానకి భర్త మెల్లగా అన్నాడు ''పాపం ఎందు కాలశ్యం అయిందో మరోసారి చూడు''

''చూడను నా పిల్లలు యెంతో విలువైన వాళ్ళు దీనికా విలువ తెలియటంలేదు. రాణీలావచ్చి రోజూకోసాకు చెప్తుంది. దీని సంగతి మీకేం తెల్సుగానీ పదండ''

విసవిసా నడుస్తోంది జానకి యిద్దరి పిల్లల చేతులనీ గట్టిగా పట్టుకుని

''అమ్మా... సీతని తీసేయవద్దమ్మా... చాలా మంచిదమ్మా''

బాబు సణుగుతూనే వున్నాడు.

''పాపం రేపు రమ్మని చెప్పవే'' భర్త యిలా అనేసరికి జానక్కి వళ్ళు మండిపోయి టక్కున నిల్చి ''మీకేం తెల్సు దాని జాణతనం. ఒకసారి తండ్రికి జ్వరం అంది. ఒకసారి 'చీరే'లేదు చాకలితేలేదు అంది అలా అన్నందుకు జాలిపడి ఓ చీరెకూడా యిచ్చాను. అసలు మీరొట్టి అమాయకులు. దీనికి యీ నీలుగు యెందుకో తెల్సునా? యస్సెల్సీపాసై పైపు పాసైనాను అనీ, వుద్యోగం దొరకక గతిలేక మనదగ్గర ఆయాగా వున్నా దాని టెక్కు పోవటంలేదు అసలు నిజం చెప్పాలంటే యీ చదువుకున్నదాన్ని పిల్లలని స్కూల్లో దింపేందుకు కుదుర్చుకోవటం నాది తప్పు చెంపలు వేసుకుంటున్నాను''

యింక మరోమాట మాట్లాడకుండా గబగబా వెళ్ళిపోతూన్న ఆవిడని అనుసరించక తప్పలేదు ఆయనకి సీత మౌనంగా అలాగే నిల్చుండిపోయింది చాలా సేపు సీత హైస్కూలు చదువు ముగిస్తూ యెన్నో కలలు కంది యేదైనా! చిన్న వుద్యోగం చూసుకుని పక్షవాతంతో మూలపడిన తండ్రిని పోషించుకుంటూ నైట్ కాలేజీలో చేరాలనీ, డిగ్రీ తీసుకుని మరికాస్త పెద్ద వుద్యోగం సంపాదించుకుని జీవితంలో అలా అలా పైపైకి పోవాలని కానీ వుద్యోగప్రయత్నంలోనే యెన్నో అనుభవాలని యెదుర్కొంది

''యీ చదువు కూడు పెడుతుందా!'' అని దీర్ఘంగా ఆలోచిస్తూండేది అసలు డబ్బు సంపాదించటం యెలా! అని ఆలోచిస్తూండేది రెండు మూడు ట్యూషన్స్ కుదుర్చుకుంది యిద్దరు పిల్లల్ని స్కూలుకి తీసుకువెళ్ళటం తీసుకురావటం చేస్తూ తన నెలసరి రాబడి లెక్కించుకుంది యాభై రూపాయలు దాటలేదు యంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ చుట్టూ తిరిగి తిరిగి అలిసిపోయింది.

''యిదేం ప్రపంచం నాన్నా'' అంది బాధగా ఒకసారి తండ్రితో రామయ్య 'నవ్వి' ''తల్లీ అధైర్యపడకు మనకి అర్ధాకలిలో బతికేందుకైనా ఆధారం వుంది కానీ అదీ లేని వాళ్ళు మనదేశంలో లక్షలకొద్దీ వున్నారమ్మా'' అన్నాడు

రమయ్య పక్షవాతం రాకముందు ఓ కంపెనీలో పనిచేసేవాడు తిండికీ బట్టకీ బొటాబొటీగా జీవితం సాగిస్తూనే కూతుర్ని హైస్కూలు చదువు పూర్తి చేయించాడు అనారోగ్య కారణంగా తన వుద్యోగం పోగొట్టుకుని కూతురికే భారం అయి కూర్చున్నానే అని బాధపడిపోతూ కుమిలిపోతున్నాడు

యిలాంటి పరిస్థితిలో తనకి యీ వచ్చే యిరవై రూపాయలూ పోవటంతో సీతకళ్ళ

మా ఉత్తమాభిరుచికి చిహ్నం...
నవసాహితీ
కొత్త-చిగుళ్ళు
ఆచేటి నాగమణి రచనలు

| | |
|---|---|
| అన్నపూర్ణ | 6.00 |
| ఆడది | 6.00 |
| ఛాయ | 8.00 |
| అర్చన | 8.00 |
| పేయింగ్ గెస్ట్ | 8.00 |

మా డిస్ట్రిబ్యూషన్ నవలలు
మేఘశ్యామ్ రచన

| | |
|---|---|
| జీవన సమరం | 10.00 |

అవసరాల రామకృష్ణారావు రచన

| | |
|---|---|
| గణిత విశారద | 5.00 |

45 రూ/- M.O చేసిన మొత్తం పుస్తకాలు పోస్టు ఖర్చులు భరించి పంపగలము.
నవసాహితి బుక్ హౌస్
ఏలూరురోడ్. విజయవాడ-2

ప్రతీ
జి.ఇ.సి.
ఒస్రాం
బల్బు
20 శాతం హెచ్చు ఓల్టేజితో
పరీక్షింప బడినది.
G.E.C.
Osram
OBM-4494A TEL

# చంద్రుడికో నూలుపోగు

నీటి కుండలే అయ్యాయి. కానీయేం చేస్తుంది. ట్యూషన్‌కి టైము అవటంతో మెల్లగా వెనక్కి తిరిగింది.

*   *   *

సరళ భర్తకి పెద్ద వుద్యోగమే. పెద్ద బంగళా కారూ నవుకర్లూ వగైరా చాలా అట్టహాసంగా వుంటుంది యిల్లు. సరళ పిల్లలకీ సీత ట్యూషన్ చెప్తోంది. శ్రీమంతురాలే అయినా సరళలో అహంభావం కానీ నిర్లక్ష్యంగానీ కన్పించవు. సీత అంటే జాలి పడుతూ వుంటుంది. సీత కష్టసుఖాలు అడిగి తెల్సుకుంటూవుంటుంది. సరళ పిల్లలు లతా వనజా కవలపిల్లలు. తెలివిగలవాళ్ళే కానీ అల్లరి చేయటంలోవున్న హుషారు చదువులో కన్పించదు. వాళ్ళకి నోట్సు రాసుకోవటం బద్ధకం.

సరళ యెంత మంచిదైనా తన పిల్లలిద్దరూ క్లాస్‌లో ఫస్ట్ వస్తేగానీ ఆవిడకి తృప్తి వుండదు. అందుకే అంటుంది. "సీతా పిల్లలచేత చదివించటం పరీక్షల్లో ఫస్ట్ మార్కులు తెప్పించటం అంతా నీదే పూచీ" అని.

సీత 'లత'కీ 'వనజ'కీ నోట్స్ రాస్తోంది తల వంచుకుని. వాళ్ళిద్దరూ పుస్తకాలు పడేసి వెళ్ళినవాళ్ళు యెంతసేపటికీ అంతులేరు. యెవరో చుట్టాలు వచ్చినట్లున్నారు. బిగ్గరగా మాటలు విన్పిస్తున్నాయి. పిల్లలిద్దరూ అందంగా డ్రెస్ చేసుకుని పరుగున వచ్చి.

"టీచర్ మా అంకుల్ సినిమా ప్రోగ్రాం వేశారు. యివాళకి సెల వివ్వాలి" అనేశారు యేకకంఠంతో.

"పరీక్షలు దగ్గర కొస్తూంటే యిలా చదువు వాయిదాలేస్తే యెలా!" కోపాన్ని మింగుతూ అంది. నోట్స్ రాస్తూనే.

"టీచర్ మీరు యిలా అంటారనే మా అంకుల్‌ని అడగమన్నాం. అదిగో వచ్చారు" వనజ అంది మెల్లిగా కొత్త గౌనుకి వున్న లేసుని చేత్తో తడిమి చూసుకుంటూ.—

సీత కంగారుగా తలెత్తి చూసింది. సరళ తమ్ముడు ఫుల్ సూటులో ముస్తాబై వచ్చాడు అక్కడికి. సీత పమిట భుజం నిండా కప్పుకుంటూ లేచి నిల్చుంది.

"అరెరె...కూర్చోండి టీచర్. చూడండి వీళ్ళిద్దరికీ పరీక్షలు దగ్గర అవుతూన్నాయి



అమృతాంజన్ లిమిటెడ్‌వారి గ్రైప్ మిక్స్చర్ జీర్ణశక్తిని సరిచేస్తుంది. దానికి తోడ్పడుతుంది. బిడ్డని ఆరోగ్యంగా. సంతోషంగా ఉంచుతుంది. అమృతాంజన్ లిమిటెడ్‌వారి గ్రైప్ మిక్స్చర్‌నులినొప్పి, వాయువు అజీర్ణం, పళ్ళువచ్చే కాలంలో ఇబ్బందులు వాటికి మంచి గుణం ఇస్తుంది.




అమృతాంజన్ లిమిటెడ్

బిడ్డ సంతోషంగా ఉంటే
అమృతాంజన్ గ్రైప్ మిక్స్చర్
వాడినట్లే

OBM: 2642TG

కదూ! అయినా యివ్వాళ్టికి సినీమాకి వది లేయండి రేపు అయిదింటికే నిద్రలేపి వాళ్ళ చేత చదివించే పూచీ నాదీ సరేనంటారా'' అందంగా హుందాగా నిల్చుని వినయంగా అడిగే అతన్ని ఒక్క క్షణం తలెత్తి చూసింది సీత అతని కళ్ళు గమత్తుగా వున్నాయి విశాలమైన నుదురు మీదికి మెత్తగా జారుతున్న క్రాపు మరీ అందంగా కనిపిస్తోంది సరళ పోలికలు స్పష్టంగా కన్పి స్తూంటే అతనికి జవాబు చెప్పటం మర్చి పోయి "వీళ్ళ ఖరీదయిన మనుషులు అయినా నెమ్మదిగా కన్పిస్తున్నారే! మనిషి మంచివాడు కావటానికి డబ్బుతో సంబంధం లేదా! పేదవాళ్ళంతా మంచివాళ్ళ అన్నట్టూ భాగ్యవంతులందరూ చెడ్డవాళ్ళ అన్నట్టూ కథల్లో రాస్తారు కదూ! అసలు ఏది నిజం అయివుంటుంది!''

"టీచర్! మాకు శలవియ్యలేదు'' హరీన్ యిలా అనటంలో సీత ఆలోచనలు ఆగి పోయాయి వులిక్కిపడినట్టు అయి తనని తను సంబాళించుకుంటూ

"నేను శలవు యివ్వటం యేమిటి! డబ్బు తీసుకుని చదువు చెప్పేదాన్ని'' అంది

"అహ అలా అనకండి టీచరమ్మ అంటే టీచరమ్మే'' హరీన్ మాటకి అడ్డు వస్తూ వనజ

"మా టీచర్ మంచివారు'' అంది

సీత తెప్పరిల్లి, "వెళ్ళిరండమ్మా'' అంది హరీన్ 'నమస్కారం' అనేసరికి సీత యాంత్రి కంగా చేతులు జోడించింది హరీన్ చేతులు పట్టుకుని యిద్దరు పిల్లలూ లాక్కు పోయారు వెళ్ళిపోతున్న అతన్ని అలాచూస్తూ నిలబడింది సీత

వాకిట్లో కారు డోర్ వేసిన శబ్దం అయింది మరో నిమిషంలో అది వెళ్ళి పోయిన శబ్దమూ అయింది సీతకి పరమా నందంగా వుంది అంత అందమైన చదువు కున్న భాగ్యవంతుడైన యువకుడైన హరీన్ మర్యాదగా మాట్లాడినందుకు మనస్సులో యేదో తృప్తిగా వుంది తర్వాత చాలాసేపు కూర్చుని నోట్సు కంప్లీటుచేసి ఓ చిన్న కాగితం మీద లతా వనజా యే యే పాఠాలు చదవాలో రాసిపెట్టి దాన్ని వాళ్ళకి యిమ్మని చెప్పి మెల్లగా యింటి ముఖం పట్టింది

మరో రెండు ట్యూషన్లు యేవైనా దొరికితే బావుండు అనివుంది. తనకి తెల్సిన వాళ్ళకందరికీ చెప్పింది యెవరన్నా కావా లంటే చెప్తాను అని కానీ యిప్పటివరకూ కుదరలేదు

యిల్లుచేరిన సీత పొగతో మండని కట్టెల పొయ్యిని వూదుతూ అవస్త పడుతూన్న తండ్రిని చూసి బాధపడిపోతూ "నాన్నా నే వచ్చాను లే'' అంది కళ్ళు నలుపుకుంటూ పొయ్యిదగ్గరికి వస్తూ

'అమ్మయ్య' అనుకుని చిరిగిన తువ్వాలుతో కళ్ళుతుడుచుకుంటూ యివతలకి వచ్చాడు రామయ్య

సీత అలవాటుగా పనిచేసుకుంటూనే

"నాన్నా మనుషుల్లో యిన్ని వ్యత్యాసా లెందుకు వుంచాడు భగవంతుడు కొందర్ని భాగ్యవంతులుగా? కొందర్ని బీదవాళ్ళగ యెందుకు చేశాడు?'' అంది

"యిదంతా భగవంతుడెందుకు చేశా డమ్మా, మనుషులు సృష్టించినవే యివన్నీ అన్నట్టు అసలు విషయం మర్చిపోయ్యా నాకో చిన్న వుద్యోగం దొరికిందమ్మా''

"నిజంగా! ఏం వుద్యోగం''

"దేవుడిగుడి శుభ్రం చెయ్యటం . యింకా ''

"జీతం యెంతిస్తారు''

"యెంతిచ్చినా వాలు యిరవై యిస్తా నన్నారు ఆ దేవుడి దగ్గిర యే పనైనా చేస్తూ ఒతగ్గలను చూడమ్మా నువ్వు దేవుడు లేడు అంటావు కానీ నాకు వున్నా డనే నమ్మకం''

సీత పైకి తండ్రితో దేవుడులేడు అ వాదిస్తోంది. కానీ లోలోపల వున్నాడేమో అ అనుకుంటుంది. ఒకవైపు తనకి రెండ ట్యూషన్లు పోయాయని తల్లడిల్లిపోయింది కానీ యిలా మరో దారి దొరికింది. చాల పొదుపుగా బ్రతకాలి. బైటకి వెళ్ళాలంటే ఒక్కటే చీర మరో చీర కొనుక్కోవాలి కానీ యెలా. కనీసం యిరవై రూపాయలన్నా కావాలి .

ఆలోచిస్తూ వుండిపోయింది.


*  *  *

సీత సరళగారి యింటికి వస్తూనే వుంది, హరీన్ అప్పుడప్పుడూ కన్పిస్తూనే వున్నాడు, సీతని చూడగానే చిరునవ్వుతో

'నమస్కారం టీచర్' అంటాడు.

"మీకు టీచర్నికాను'' అంది ఒకసారి కోపంగా.

"గౌరవనీయులు అని అర్థం'' హరీన్ యిలా అంటే యింకేం చెప్పలేక వూరుకు నేది సరళ ఒకసారిఅంది "మా తమ్ముడికి లక్షరూపాయల ఆస్తివుంది. హాయిగా అమె రికా వెళ్ళరా అంటాను. అక్కడ డబ్బు యింకా పదిరెట్లు సంపాదించుకోవచ్చు, సంపాదించిన డబ్బుతో లభించే సుఖాలని యెన్నింటినో పొందవచ్చుఅని వాడూ ఆలో చిస్తున్నాడు అమెరికా వెళ్ళి వచ్చిన తర్వాత పెళ్ళి చేసుకోవటమా! లేక పెళ్ళి చేసుకునే హాయిగా వెళ్ళిపోవటమా అని'' సీత ఆమె చెప్పేదంతా మౌనంగా వింటూ వుంది.



"అసలు వాడికి యే ఆడపిల్లా నచ్చందే! యెంద రెందరో అందమైన చదువుకున్న ఆడపిల్లలు, డబ్బున్న పిల్లలు వచ్చారు "వుహూఁ నచ్చలేదు" అంటాడు అసలు వీడికి పెళ్ళాం యింకా పుట్టివుందో పుట్టాలో" అంటూ నవ్వేసింది ఆవిడ.

వుద్యోగ ప్రయత్నంలో తిరిగి తిరిగి అలిసి ఋ యింటికి వెళ్ళిపోతూన్న సీత, ప్రక్కన రున వచ్చిన కారువైపు తీక్షణంగా ాసింది ఆగిన కారులో డ్రైవింగ్ ములో కూర్చున్నాడు హరీన్.

"నమస్కారం టీచర్! రండి మీ యింటి గ్గర డ్రాప్ చేస్తాను" అన్నాడు

"థాంక్స్ మీలాంటివారూ మీ కారూ ాగల్గిన విశాలమైన వీధులు కావు మావి"

"ఓహో! సరే వస్తాను" అంతే! కారు ళ్ళిపోయింది సీత మనస్సు భగ్నమండి ల్లే అయింది తన చిరిగిన చీరె వైపు యాసుకుంది. తనతో మాట్లాడుతూ కూడా ఈచిరుగునే చూస్తూన్నది గ్రహించింది అందుకే యింత కోపం వచ్చింది. ఆ చిరు బని వేళ్ళతో గుంజింది చిరుగు మరీ పెద్దదైంది. సీతలోని ఆవేశం యిప్పుడు చప్పగా చల్లారిపోయింది యిప్పుడు నష్టపడింది యెవరు? నీళ్ళునిండిన కళ్ళని తుడుచుకుంటూ చీ ఛీ యేమిటిది! యెప్పుడూ యెరుగని బలహీనత తనని తనే మందలించుకుంటూ యిల్లు చేరింది

* * *

'లత'కీ 'వనజ కీ చదువుచెప్పి యింటికి వెళ్ళిపోతూంటె వనజ ఓ పాకెట్టుతోబాటు చిన్న చీటీ కూడా అందించి "టీచర్ అంకుల్ మీకిమ్మన్నారు" అంది సీత ముఖం నల్లగా మాడిపోయింది అయినా చీటీ విప్పి చదువుకుంది "టీచర్ నమస్కారం మీరేం అనుకోకుండా యీ చీరెలు స్వీకరించండి. హరీన్"

యింతే రాసివుంది. సీత క్షణం ఆలోచించింది ఆ వాక్యాల్లో అసభ్యత లేకున్నా అవమానం అభిమానంతో వేగిపోయింది వెంటనే తనూ రాసింది

"హరీన్ గారూ

నమస్కారం.

మాలాంటి పేదవాళ్ళమీద మీకున్న దయకి ధన్యవాదాలు కానీ మీ దయతో మమ్మల్ని 'యాచకులని' చేయకండి. కష్టించి బ్రతికే మేం మిగుల్చుకున్నది అపురూపమైన ఆత్మ గౌరవం ఒక్కటే! అదె మాకు ప్రాణం.

నమస్కారం

సీత"

"యీ చీటీ, ఆ పాకెట్టూ మీ అంకుల్ కి యివ్వు వనజా" అని చెప్పి యింటికివస్తూ తృప్తిగా నిట్టూర్చింది

రామయ్య దేవాలయంలో పూజారి చెప్పిన పనులన్నీ చేస్తూనే వున్నాడు తమ కోర్కెలు తీర్చిన అమ్మవారికి పట్టుచీరెలూ కానుకలూ అర్పించే భక్తజనాన్ని కన్నార్పకుండా చూస్తూనే వున్నాడు. వయస్సులోవున్న తన కూతురు వళ్ళు దాచుకోను ఒక్క చీరె లేదు కానీ యీ దేవతకి యెన్ని చీరెలు

యాభైయేళ్ళ జీవితంలో యెన్నో కష్టసుఖాలు అనుభవించి నేర్చుకున్న శాంతం యివాళ రామయ్యలో మచ్చుకి కూడా కన్పించటంలేదు కారణం యేమంటే సీత రాత్రి చీరె వుతికి పెరట్లో ఆరేసుకుని లంగామీద ఓ పాత దుప్పటి ఓణీలా వేసుకుని నిద్రపోయింది కానీ తెల్లవారి లేచిచూస్తే చీరె లేదు. కానీ ప్రక్క వాటాలో కాపురంవున్న నారయ్య తాగి సంగీతాలు పాడుతూ 'సీతమ్మ చీరె గోవిందో హరి' అంటూ బజనచేస్తూ ఫ్పట్లుగా డాన్సు చేస్తున్నాడు

రామయ్యకి విషయం అర్థమైపోయింది మూలనున్న మొండికత్తి పట్టుకుని ఆవేశంగా కాలు యీడ్చుకుంటూ వెళ్ళాడు. నారయ్యమీద కలియబడ్డాడు

సీతా, చుట్టు పక్కలున్న వాళ్ళూ అడ్డం వచ్చినా పిచ్చిబలంతో పొడిచి పారేశాడు సీత తండ్రిని అమాంతం పట్టుకుని తనింట్లోకి లాక్కువచ్చింది.

### బట్టతలల పోటీ

జపాన్‌లో 69 ఏళ్ల హికో సాబురో కవామెటో అన్న ఆయన 'జపాన్'లో అతి చక్కని బట్టతల 'వ్యక్తి'గా ఎన్నికయ్యాట్ట బట్టతల పోటీలో ఈయనతోపాటు మరో 15 మంది పాల్గొన్నారట ఈ బట్టతలకి కొలమానం ఏమంటే బట్టతల వైశాల్యం, అది ఎంత చక్కగా నిగ నిగలాడుతూ మెరుస్తూ వుంది అనీట!

అయితే నారయ్యకి కావల్సినవాళ్ళు పోలీస్ రిపోర్టిచ్చి వచ్చారు అంతే రామయ్య జైలుకి వెళ్ళాడు

శోకదేవతలావున్న సీతని ఇరుగూ పొరుగూ వూరడించ లేక పోతున్నారు రెండు రోజులు భారంగా జరిగి పోయాయి సరళ నౌకరుచేత కబురంపింది. యెందుకు రావటం లేదు అని. నౌకర్లువెళ్ళి జరిగింది అంతా చెప్పాడు సరళకి

ఆసమయానికి అక్కడే వున్న హరీన్ అంతా విన్నాడు నౌకరు ద్వారా ఇంటివివరాలు కనుక్కుని కారు తీసుకుని బయలు దేరాడు కానీ తన కారు లోపలికిపోయే అవకాశంలేక రోడ్డుమీద వదిలి, లోపలికివస్తూ 'రామయ్య యిల్లు యెక్కడ' అంటూంటే అందరూ విరగబడి చూశారు అతన్ని

హరీన్ అదేం పట్టించుకోలేదు సీనా రేకు తలుపు టిక్ టిక్ శబ్దం చేశాడురెండుసార్లు.

"ఎవరు?" సీతగొంతువిని హరీన్ తలుపు తోసుకుని ఓ అడుగు ముందుకు వేశాడు

సీత హరీన్‌ని చూస్తూనే నిర్ఘాంతపోయింది

"మీరా! యిక్కడికి వచ్చారా! యెలా వచ్చారు?" ఒక్కో మాటా పెదవిదాటి బైటికి వచ్చాయి అస్పష్టంగా హరీన్ కళ్ళు ఆ చిన్న గదినీ అందులోవున్న సామానులనీ లంగా కట్టుకుని కప్పుకునే కంబళీ పైటగా వేసుకున్న ఆ అమ్మాయినీ చూస్తూ అలానే వుండిపోయాడు

"టీచర్ నమస్కారం" అన్నాడు యెలాగో అలా సీత ప్రతినమస్కారం చెయ్యలేకపోయింది దుఃఖం కట్టలు తెంచుకువచ్చింది. హరీన్ అత్యంత ఆత్మీయుడిలా అన్పించాడు ఆ క్షణంలో అంతేకాదు అతనిలో సరళా, వనజా, లతా అందరూ కన్పిస్తున్నారు సీత వెక్కి వెక్కి యేడుస్తూనే వుంది హరీన్‌కి సీతని యెలా వోదార్చాలో తెలియలేదు.

* * *

'లేమి' అనేదానికి అర్థం అనుభవ పూర్వకంగా తెలియదు కాని చదివీ,చూసీ కొంత తెల్సుకున్నాడు అయితే యిక్కడ యీ 'సీత' స్థితి చూస్తూవుంటే అతని తల గిర్రున తిరిగిపోయింది

అసలు మనదేశ పరిస్థితి యేమిటి! యీ సమాజంలో ఎవరెవరు యెలా జీవిస్తూన్నారు! మనిషికి కనీస అవసరం అయిన తిండికీ బట్టకీకూడా యింత కరువుగావుందా!

యింకా యింకా యెన్నెన్నో ప్రశ్నలు అతన్ని నిలదీస్తూన్నాయి.

కానీ సీత పరిస్థితి వేరుగావుంది. తన బాధని వెళ్ళబోసుకుంటూవుంది.

"నేనసలుయీకాస్త చదువూచదవకుంటే బాగుండేది. హాయిగా నాలుగు యిళ్ళలో అంట్లు తోముకునైనా బ్రతికేదాన్ని. యీ చదువు నాకు అటు వుద్యోగాన్ని యివ్వలేక పోయింది. యిటు కూలిపనీ చేతకాకుండా చేసింది. సమాజంలో హైక్లాసు వాళ్ళూ హాయిగా బ్రతుకుతున్నారు. యిటు కూలీనాలీ చేసుకుని బ్రతికేవాళ్ళూ కొంతవరకూ ఫర్వేదేమో! కానీ మాలాంటివాళ్ళు యిటూ అటూకాక త్రిశంకు స్వర్గంలో వ్రేలాడుతూన్నారు."

సీత వెక్కిళ్ళమధ్య యింకా యేదేదో అంటోంది. హరీన్ వింటున్నాడు. కానీ యిరుగూ పొరుగూవాళ్ళు తొంగి చూస్తున్నారు. యేదేదో అనుకుంటూన్నారు అది చూసిన సీతకి యేడుపు ఆగిపోయింది. కళ్ళు గట్టిగా తుడుచుకుంది.

"యింతకీ మీరెందుకు వచ్చినట్లు ?"



కాస్త చికాకుగా అంది.

"... ... ... ..."

"చెప్పండి... ?" రెట్టించింది. సీత. హరీన్ యిప్పటికి చూశాడు. తమరిద్దరినీ చాలామంది వింతజంతువులని చూసినట్లు చూస్తూన్నారని.

"చెప్పండి" సీత పెద్దగా అరిచింది.

"రాకూడదని తెలియక...వచ్చాను టీచర్. నమస్కారం" అంటూ గిరుక్కున తిరిగి వెళ్ళిపోయాడు.


సీత కూలబడిపోయి ముఖం రెండు చేతులతోనూ కప్పేసుకుంది.

* * *

రెండునెలలు గడిచాయి అతిభారంగా.

'పోస్ట్' అన్న కేకకి ఆశ్చర్యపడి బైటికి వచ్చి పోస్టుమాన్ అందించిన యింటర్వ్యూ


కుటుంబము అంతటికి 2 ఫోస్‌ఫోమిన్ టానిక్కు వలన ఆరోగ్యము కలుగును




ఫోస్‌ఫోమిన్ ఐరన్

స్త్రీల కోసం ఐరన్ టానిక్

శరీరములో ఆరోగ్యమైన ఎర్రని రక్తం కోసం అదనంగా ఐరన్ సమకూర్చి, శరీరంలో ఐరన్ పాలు సరిగ్గా ఉండేందుకు తోడ్పడుతుంది. దీనిలో బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్స్ కూడా ఉన్నాయి. అవి మీలో ఆరోగ్యాన్ని పెంపొందించడమేగాక మీకు చురుకుదనాన్ని యిస్తాయి. అలసటను దూరం చేస్తాయి. స్త్రీల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన ప్రథమ టానిక్—ఫోస్‌ఫోమిన్ ఐరన్.



ఫోస్‌ఫోమిన్ విటమిన్

కుటుంబము అంతటికి విటమిన్ టానిక్

పండ్ల రుచిగల టానిక్. ఆహారాన్ని పూరించేందుకు మేలైనది. దీనిలో ముఖ్యమైన బి-కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపుల్ గ్లిసరోఫాస్ఫేట్లు ఉన్నాయి. అవి మీ కుటుంబానికంతటికీ ఆరోగ్యాన్ని, చురుకుదనాన్ని సమకూరుస్తాయి. కుటుంబంలోని వారందరూ మెచ్చే టానిక్— ఫోస్‌ఫోమిన్ విటమిన్.

ఫోస్‌ఫోమిన్ టానిక్కులు: ఆకలిని, శక్తినీ అధికం చేస్తూ శరీరంలో రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయి

SQUIBB® SARABHAI CHEMICALS LTD. ® ఇ ఆర్ స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రెజిష్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం వీరి లైసెన్సుదారు ఉపయోగదారులు ఎస్‌సిఎల్.

Shilpi SC 4A/75 tel

కార్డు అందుకుని "యిదెలావచ్చిందినాకు ." అనుకుంది యీసారైనా వుద్యోగం వస్తుందా! వస్తే యెంత బాగుండు! ఆశా నిరాశల మధ్య వూగుతూనే సీత ఆ కంపెనీకి వెళ్ళింది కొత్తగా పెట్టిన కంపెనీ అది. చాలామంది అమ్మాయిలు వచ్చివున్నారు అక్కడ.

"లాభంలేదు నాకు రాదు" నీరసపడి పోతోంది మనస్సు. ప్రక్కనున్న అమ్మాయిలు

# చంద్రుడికో నూలుపోగు

చెప్పుకుంటూన్నారు. అమ్మాయిలకే యెక్కువ అవకాశాలు వున్నాయట అని

తనపేరు విన్పించగానే వణికే కాళ్ళతో సెకండ్‌హాండ్ బట్టలమ్మేవాడిదగ్గర కొన్న వెల్సిపోయిన వాయిలు చీరె పైటకొంగు నిండా కప్పుకుని లోపలికి అడుగుపెట్టింది సీత ఎదురుగా కుర్చీలో కూర్చున్న వ్యక్తిని చూసి ఆశ్చర్యపోతూ .

"సర్ మీరు ."

"నమస్కారం టీచర్! కూర్చోండి" అన్నాడు హరీన్

"అలా పిలవద్దు"

"అలవాటు అంతే"

"మీరు . యిక్కడ " ఆశ్చర్యం నుంచి తేరుకున్న మనస్సు ఆనందంలో స్పందిస్తోంది

"ఈ కుర్చీలో ఎందుకు కూర్చున్నానూ అంటారా మా పెద్దలు సంపాదించి యిచ్చిన ఆస్తిని యెలా సద్వినియోగం చెయ్యాలో తెల్పింది అసలు డబ్బు అంటూ వుంటే యేం చేయవచ్చునో కూడా తెల్పింది"

"అంటే?" అయోమయంగా చూసిందిసీత.

"యీ కంపెనీ యెందుకు పెట్టానో తెల్సునా! మీలాంటి సీతమ్మలకి కనీస అవసరాలైన 'తిండీ, బట్టా' కి కొదువ లేకుండా 'చంద్రుడికో నూలుపోగు' అన్నట్లు కొందరికైనా సాయపడదాం అని యీ ఫ్యాక్టరీ మీలాంటి సీతమ్మలకే అంకితం దీని అభివృద్ధి మీ కృషిమీద ఆధారపడ వుంది కృషికి ఫలితం కూడా మీ అందరిదే నేను మీ అందరిలోను ఒకడిని" ఆవేశంగా చెప్తున్నా హరీన్ గొంతులో ఏదో తృప్తి విన్పిస్తోంది.

"సర్"

"మీకు ఆర్డర్స్ యింటికే వస్తాయి చివరిగా ఒక్కమాట నా యీ కృషికికారణభూతులు మీరు"

"హరీన్ బాబూ" సీతకళ్ళు సంతోషంగా మెరిశాయి. అది చూసిన హరీన్

"చాలు యిది చాలు టీచర్" తృప్తిగా అన్నాడు

"హరీన్ బాబూ 'స్త్రీ'ని యింతగా గౌరవించే మీకు నమస్కారం" నమస్కరిస్తుంటే, హరీన్ వారిస్తూ "మీలాంటి సీతమ్మలూ ఝాన్సీలూ, దుర్గాబాయిలూ, సరోజినీలూ వున్నంతవరకూ హరీన్‌లు వుంటూనే వుంటారేమో!"

సీతకళ్ళు ఆనందంలో వర్షిస్తున్నాయి కొత్త ఫ్యాక్టరీ యిప్పుడు చిన్నదే అయినా ముందు ముందు దినదినాభివృద్ధి చెందుతూ తనలాంటి యెందరికో జీవనాధారం అవుతూ స్పష్టంగా కళ్లలో మెదులుతోంది సీత ఆనందంలో పొంగిపోతోంది, భవిష్యత్తుని వూహించుకుంటూ.


## 1976-77 ఫలితాలు

మీరు వ్రాస్తున్న వేళ తెల్పుచు ఏదేనా పువ్వు పేరు లేదా అక్షరంపేరు మాత్రం తెల్పండి 12 నెలలకు మీ జీవిత ఫలితాలు **Rs. 5/-** లకే **(Rs. 5/- only)** తెల్పబడతాయి

**"DESTROYER"**

**Destroyer** అసహ్యమైన, అనవసరమైన వెంట్రుకలను 3 నిమిషాలలో కుదుళ్ళనుంచి పూర్తిగ తొలగిస్తుంది తిరిగి రాకుండ నివారిస్తుంది.

డిస్ట్రాయర్ చర్మాన్ని మెత్తగ, మృదువుగ శిశువు చర్మంవలె ఉంచుతుంది చర్మానికి మంట పుట్టించదు, నిరపాయకరమైనది వెల బుడ్డి 1కి **Rs. 3/-** పోస్టేజిఅదనం పూర్తి కోర్సు 3 బుడ్లు **Rs. 8-00**

**"Correspond in English"**
**UNITED COMMERCIAL CO.**
**(A M W 2/76)**
**Beat No 32, Flat Door 3884x**
**Ambala Cantt 133001 (N I)**



## మీకు సంతానం లేదా ?



ఆపరేషన్, యితర వైద్య చికిత్సలచె నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతానవంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు.

ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం

రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి – 2.



దేహపుష్టికి ఆరోగ్యానికి

పండిత డి. గోపాలాచార్యులవారి

జీవామృతం

1898 నుండి ప్రసిద్ధి గాంచినది

ఆయుర్వేదాశ్రమం
(ప్రైవేట్) లిమిటెడ్
మదరాసు 17.



USE ALWAYS...

Neel-Kaal inks

ఎల్లప్పుడు వాడండి...

నీల్‌కాల్ సిరాలు

IS: 1221

MADE IN ALL COLOURS BY: KALA PARISHAT, GUNTUR (A.P)